FISCHER MEDICAL VENTURES LIMITED
Registered Office Address: Survey No. 480/2 AP Medtech Zone, Nadupura Village, Pedagantyadu Mandal, Visakhapatnam, 530032
CIN: L86900AP1993PLC118162
Email: enquiry@fischermv.com | Website: www.fischermv.com | Contact 9080966548

November 04, 2026

To

BSE Limited
Corporate Relationship Department
25th Floor, P J Towers
Dalal Street, Fort,
Mumbai – 400 001
BSE Scrip Code: 524743

To

National Stock Exchange of India Ltd. Exchange Plaza, 5tll floor
Plot No. C/ 1, G Block,
Bandra-Kurla Complex Bandra (E),
Mumbai - 400 051
NSE Symbol: FISCHER

Dear Sir/ Madam,

Sub: Newspaper Advertisement – Special Window for Re-lodgement of Transfer Requests for Physical Shares

Pursuant to Regulation 30 and other applicable provisions of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015, we hereby inform that the Company has published a newspaper advertisement regarding Special Window for Re-lodgement of Transfer Requests for Physical Shares, in compliance with SEBI Circular No. HO/38/13/11(2)2026-MIRSD-POD/ I/3750/2026 dated January 30, 2026.

Please find enclosed copies of the said newspaper advertisement published in the English daily "Financial Express" and Telugu daily "Vishalandra" on 4th November 2026, having electronic editions, inter alia informing the shareholders that a Special Window has been opened from February 05, 2026 to February 04, 2027 for re-lodgement of transfer requests of physical shares which were rejected, returned or not attended due to deficiencies in documents, process or otherwise, and advising investors to submit the required documents to the Company's Registrar and Share Transfer Agent.

This is for your information and record.

Thanking You,

Yours Truly,

For **Fischer Medical Ventures Limited**

BALAJI GANDLA
Digitally signed by BALAJI GANDLA
Date: 2026.11.04 12:28:05 +05'30'

Balaji Gandla
Company Secretary and Compliance Officer

FISCHER MEDICAL VENTURES LIMITED

CIN: L86900AP1993PLC118162

Registered Office: No.480/2, Andhra Pradesh Medtech Zone Limited, Nadapura Village, Pedagantyada Mandal, Nadupuru, Visakhapatnam, Andhra Pradesh, 530044
Corporate Office: Level 8, Prestige Palladium Bayan, No. 129-140 Greams Road, Chennai, Tamil Nadu, 600006
E-mail: cs@fischermv.com | Website: www.fischermv.com

SPECIAL WINDOW FOR RE-LODGEMENT OF TRANSFER REQUESTS FOR PHYSICAL SHARES

Pursuant to the SEBI Circular No. HO/38/13/11(2)2026-MIRSD-POD/ I/3750/2026 dated January 30, 2026, all shareholders are hereby informed that a Special Window is open from February 05, 2026 to February 04, 2027, to facilitate re-lodgement of transfer requests of physical shares which were rejected, returned or not attended due to deficiencies in documents, process or otherwise.

Investors are encouraged to take advantage of this opportunity by furnishing the necessary documents to the Company's Registrar and Share Transfer Agent, Adroit Corporate Services Private Limited, at 18-20, Jafferbhoy Industrial Estate, Makwana Road, Marol Naka, Andheri East, Mumbai – 400059, Maharashtra, or by email at **info@adroitcorporate.com**

For Fischer Medical Ventures Limited
Sd/-
Balaji Gandla
Company Secretary and Compliance Officer

Place: Chennai
Date: 04.11.2026

TVS SRICHAKRA LIMITED

CIN : L25111TN1982PLC009414
Regd. Office : TVS Building, 7-B West Veli Street, Madurai 625 001. Phone : 0452 2443300
Website : www.tvseurogrip.com; E-mail ID : secretarial@eurogriptyres.com

NOTICE OF LOSS OF SHARE CERTIFICATE

Notice is hereby given that the following Share Certificate(s) issued by the Company have been reported lost or misplaced and the registered shareholder(s) have applied for issuance of duplicate share certificate(s).

Unless a valid objection is received by the Company within 15 days from the date of publication of this notice, the Company will proceed to cancel the lost share certificate and will proceed to issue duplicate certificate(s) without further intimation.

Name of the Shareholder	Kind of Securities and face value	Certificate No.	Distinctive No. From	Distinctive No. To	No. of Shares
Mr S Kishore jointly with Mr S Sundaram and Mr A M Srinivasan	Equity Shares of Rs.10/- each	132168	5915234	5915283	254
		132169	5915284	5915333	
		132170	5915334	5915383	
		132171	5915384	5915387	
		67104	3544321	3544370	
		67105	3544371	3544420	
Mr A M Srinivasan jointly with Mr S Sundaram and Mr S Kishore	Equity Shares of Rs.10/- each	132215	5916863	5916912	254
		132216	5916913	5916962	
		132217	5916963	5917012	
		132218	5917013	5917016	
		76501	3946271	3946320	
		76502	3946321	3946370	
Mr S Sundaram jointly with Mr A M Srinivasan and Mr S Kishore	Equity Shares of Rs.10/- each	132219	5917017	5917066	225
		132220	5917067	5917116	
		132221	5917117	5917141	
		76503	3946371	3946420	
		76504	3946421	3946470	

Any person having a claim in respect of the said certificate(s) should lodge such claim with all supporting documents at the Company's registered office or Registrar & Share Transfer Agent (Integrated Registry Management Services Private Limited – 2nd Floor, Kences Towers, No.1, Ramakrishna Street, North Usman Road, T Nagar, Chennai – 600017) within the stipulated period.

For TVS Srichakra Limited
Sd/-
Chinmoy Patnaik
Company Secretary

Place : Madurai
Date : November 3, 2026

नालको NALCO
A NAVRATNA COMPANY

National Aluminium Company Limited
(A Government of India Enterprise)
NALCO Bhawan, P/1, Nayapalli,
Bhubaneswar-751 013, Odisha, India
CIN : L27203OR1981GOI000920

Bauxite Mining · Alumina Refinery · Aluminium Smelter · Renewable Energy · Power Generation

NALCO: EMPOWERING PROGRESS, NURTURING EXCELLENCE

Extracts of Financial Results for the Quarter and Six Months ended September 30, 2026

(₹ in Crore)

Sl. No.	Particulars	Standalone						Consolidated					
		Quarter Ended			Six Months Ended		Year Ended	Quarter Ended			Six Months Ended		Year Ended
		30/09/2026 (Unaudited)	30/06/2026 (Unaudited)	30/09/2025 (Unaudited)	30/09/2026 (Unaudited)	30/09/2025 (Unaudited)	31/03/2026 (Audited)	30/09/2026 (Unaudited)	30/06/2026 (Unaudited)	30/09/2025 (Unaudited)	30/09/2026 (Unaudited)	30/09/2025 (Unaudited)	31/03/2026 (Audited)
1.	Total Income from Operations	5,419.44	5,302.38	4,292.34	10,721.82	8,099.28	17,843.05	5,419.44	5,302.38	4,292.34	10,721.82	8,099.28	17,843.05
2.	Net Profit/(Loss) for the period (before Tax, Exceptional and /or Extraordinary items)	2,471.34	2,688.90	1,895.23	5,160.24	3,324.50	7,767.45	2,471.34	2,688.90	1,895.23	5,160.24	3,324.50	7,767.45
3.	Net Profit/(Loss) for the period before Tax (after Exceptional and/or Extraordinary items)	2,471.34	2,688.90	1,895.23	5,160.24	3,324.50	7,767.45	2,471.30	2,689.66	1,892.00	5,160.96	3,306.89	7,748.70
4.	Net Profit/(Loss) for the period after Tax (after Exceptional and/or Extraordinary items)	1,835.09	2,002.38	1,433.17	3,837.47	2,497.03	5,815.76	1,835.05	2,003.14	1,429.94	3,838.19	2,479.42	5,797.01
5.	Total Comprehensive Income for the period Comprising Profit/Loss for the period (after tax) and other Comprehensive Income (after tax)	1,832.89	2,007.76	1,447.29	3,840.65	2,507.66	5,837.30	1,832.85	2,008.52	1,444.06	3,841.37	2,490.05	5,818.57
6.	Equity Share Capital	918.32	918.32	918.32	918.32	918.32	918.32	918.32	918.32	918.32	918.32	918.32	918.32
7.	Reserves (excluding Revaluation Reserve) as shown in the Audited Balance Sheet of the previous year	-	-	-	-	-	20,944.44	-	-	-	-	-	20,685.39
8.	Earnings Per Share (before extraordinary items) (of ₹5/- each) (not annualised):												
	1. Basic	9.99	10.90	7.80	20.89	13.60	31.67	9.99	10.91	7.79	20.90	13.50	31.56
	2. Diluted	9.99	10.90	7.80	20.89	13.60	31.67	9.99	10.91	7.79	20.90	13.50	31.56

The above is an extract of the detailed format of Quarterly Financial Results filed with the Stock Exchanges under Regulation 33 of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015. The full format of the above financial results are available on the Stock Exchange websites, www.nseindia.com and www.bseindia.com; and Company's website, www.nalcoindia.com.

Notes :

(1) In absence of Audit Committee, the financial results have been approved by the Board of Directors in its meeting held on 2nd November, 2026. Limited Review as required under Regulation 33 of the SEBI (Listing Obligation and Disclosure Requirements) Regulations, 2015 has been carried out by the Joint Statutory Auditors of the Company.

(2) The Company has four Joint Venture companies namely- 1. M/s. Angul Aluminium Park Pvt. Limited, 2. M/s. GACL-NALCO Alkalies & Chemicals Private Limited, 3. M/s. Khanij Bidesh India Limited, 4. M/s. Utkarsha Aluminium Dhatu Nigam Limited. Out of the four joint venture companies whose financials have been consolidated, financials of M/s. Angul Aluminium Park Pvt. Limited, M/s. Khanij Bidesh India Limited and M/s. Utkarsha Aluminium Dhatu Nigam Limited, have been consolidated on the basis of financials as certified by the management as on reporting date, the effect of which is not material.

(3) The Board of Directors at its meeting held on 2nd November, 2026 has approved interim dividend of ₹4.50/-per equity share (90% on face value of ₹5/- each) amounting to ₹826.48 crore for the FY 2026-27 and fixed 6th November, 2026 as the record date for determining the eligibility of shareholders for payment of interim dividend.

(4) Based on the recommendation of the Board, the shareholders of the Company had approved final dividend of ₹1.00/- per equity share (20% on face value of ₹5/- each) amounting to ₹ 183.66/- crore for the FY 2025-26 at 45th Annual General Meeting held on 31st August, 2026 and the same was paid on 28th September, 2026.
The total dividend pay out for the FY 2025-26 is ₹11.50 per equity share (interim dividend of ₹10.50/-per equity share and final dividend of ₹1.00/- per equity share) amounting to ₹ 2,112.12/- crore.

(5) The Company has not recognised the revenue from its two wind power plants (WPP) located in the State of Rajasthan due to non execution of fresh Power Purchase Agreement (PPA) since 01.04.2019 and such issue is being subjudice before Hon'ble High Court of Rajasthan based on writ petition filed by the Company.

(6) Captive coal consumed for generation of power has been reported under "Cost of power and fuel consumed". Accordingly, figures pertaining to previous periods under heads "other expenses", "Changes in inventories of finished goods and work-in-progress" and "cost of power and fuel consumed" have been regrouped.

(7) Figures pertaining to previous periods have been regrouped, recast and rearranged, wherever necessary.

Scan this QR code to view/download the Financial Results

Place : New Delhi
Dated : 02nd November, 2026

(Brijendra Pratap Singh)
Chairman-cum-Managing Director

INDIQUBE SPACES LIMITED

INDIQUBE®
GROW YOUR BUSINESS

(Formerly known as 'Indiqube Spaces Private Limited, Innovent Spaces Private Limited')
CIN: L45400KA2015PLC133523
Registered Office: Plot # 53, Careernet Campus, Kariyammanna Agrahara Road, Devarabisanahalli, Outer Ring Road, Bengaluru - 560103, Karnataka, India
Phone: +91 99000 92210, **E-mail:** cs.compliance@indiqube.com, **Website:** www.indiqube.com

UNAUDITED FINANCIAL RESULTS FOR THE QUARTER AND HALF YEAR ENDED SEPTEMBER 30, 2026

The Board of Directors of **Indiqube Spaces Limited (the "Company")** at its meeting held on November 03, 2026 approved the Unaudited Financial Results of the Company for the quarter and half year ended September 30, 2026 **("the Results")**.

The complete results with the Limited Review Report of the Statutory Auditors have been posted on the website of stock exchanges (www.bseindia.com and www.nseindia.com) and Company's website at https://indiqube.com/investor/ and can be accessed by scanning the QR code.

For and on Behalf of the Board of Directors
INDIQUBE SPACES LIMITED
Sd/-
Bhasker Dubey
Company Secretary and Compliance Officer
ICSI Membership No: A33287

Place: Bengaluru, Karnataka
Date: November 03, 2026

Note: The above information is in accordance with Regulation 33 read with Regulation 47 (1) of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015.

Adfactors 505/26

ANTHEM BIOSCIENCES LIMITED

CIN: L24233KA2006PLC039703
Regd Office: No.49, F1 & F2, Canara Bank Road, Bommasandra Industrial Area, Phase I, Bommasandra, Bengaluru - 560 099
Tel: +91 080 6672 4000 | **Email**: investors.abl@anthembio.com | **Website**: www.anthembio.com

EXTRACT OF THE UNAUDITED FINANCIAL RESULTS FOR THE QUARTER & HALF YEAR ENDED SEPTEMBER 30, 2026

(Amt in INR Mn)

Particulars	Consolidated Financial Results		
	3 Months ended September 30, 2026 (Unaudited)	6 Months ended September 30, 2026 (Unaudited)	3 Months ended September 30, 2025 (Unaudited)
Revenue from operations	5,940.32	10,122.50	5,505.04
Net Profit / (Loss) for the period (before Tax, Exceptional and/ or Extraordinary items)	2,963.73	4,409.54	2,296.03
Net Profit / (Loss) for the period before tax (after Exceptional and/or Extraordinary items)	2,963.73	4,409.54	2,296.03
Net Profit / (Loss) for the period after tax (after Exceptional and/or Extraordinary items)	2,114.63	3,314.04	1,734.28
Total Comprehensive Income for the period [Comprising Profit / (Loss) for the period (after tax) and Other Comprehensive Income (after tax)]	2,068.94	3,277.55	1,718.82
Equity Share Capital	1,127.06	1,127.06	1,123.22
Reserves (excluding Revaluation Reserve) as shown in the Audited Balance Sheet of the previous year			
Earnings Per Share (of Rs. 2/- each) (for continuing and discontinued operations) -			
1. Basic:	3.75	5.89	3.09
2. Diluted:	3.72	5.84	3.06

(Amt in INR Mn)

Particulars	Standalone Financial Results		
	3 Months ended September 30, 2026 (Unaudited)	6 Months ended September 30, 2026 (Unaudited)	3 Months ended September 30, 2025 (Unaudited)
Revenue from operations	5,721.08	9,559.50	5,527.03
Net Profit / (Loss) for the period (before Tax, Exceptional and/ or Extraordinary items)	3,041.17	4,404.77	2,533.02
Net Profit / (Loss) for the period before tax (after Exceptional and/or Extraordinary items)	3,041.17	4,404.77	2,533.02
Net Profit / (Loss) for the period after tax (after Exceptional and/or Extraordinary items)	2,208.86	3,228.95	1,984.34
Total Comprehensive Income for the period [Comprising Profit / (Loss) for the period (after tax) and Other Comprehensive Income (after tax)]	2,164.46	3,193.68	1,969.83
Equity Share Capital	1,127.06	1,127.06	1,123.22
Reserves (excluding Revaluation Reserve) as shown in the Audited Balance Sheet of the previous year			
Earnings Per Share (of Rs. 2/- each) (for continuing and discontinued operations) -			
1. Basic:	3.92	5.74	3.54
2. Diluted:	3.89	5.69	3.51

Notes:

1. The Statement of Unaudited Standalone and Consolidated financial results of Anthem Biosciences Limited (the "Company") for the quarter and half year ended September 30, 2026 have been reviewed by the Audit Committee at their meeting held on November 03, 2026 and approved by the Board of Directors of the Company at their meeting held on November 03, 2026. The above statement have been subjected to limited review by the statutory auditors of the Company. The reports of the statutory auditors are unqualified.
2. The above is an extract of the detailed format of Unaudited Financial Results filed with the Stock Exchanges under Regulation 33 of the SEBI (Listing and Other Disclosure Requirements) Regulations, 2015. The full format of the Unaudited Financial Results are available on the websites of the Stock Exchange(s) at www.nseindia.com and www.bseindia.com and also available on the website of the Company at https://anthembio.com/investors/

Place: Bengaluru
Date: November 04, 2026

For **ANTHEM BIOSCIENCES LIMITED**
Sd/-
Ajay Bhardwaj
Managing Director & CEO
(DIN 00333704)

Adfactors 505/26

This advertisement is for information purposes only and does not constitute an offer or an invitation or a recommendation to purchase, to hold or sell securities nor not for publication, distribution or release directly or indirectly outside India. This is not an announcement for the offer document. All capitalized terms used herein and not defined herein shall have the meaning assigned to them in the letter of offer dated October 7, 2026 (the **"Letter of Offer"** or **"LOF"**) filed with National Stock Exchange of India Limited (**"NSE"**) and BSE Limited (**"BSE"**), and also filed with the Securities and Exchange Board of India (**"SEBI"**).

OLA ELECTRIC
OLA ELECTRIC MOBILITY LIMITED

Our Company was incorporated as Ola Electric Mobility Private Limited on February 3, 2017, at Bengaluru, Karnataka, India, as a private limited company under the Companies Act, 2013. Subsequently, our Company was converted into a public limited company, and its name was changed to Ola Electric Mobility Limited and a fresh certificate of incorporation consequent upon change of name was issued by the Registrar of Companies, Karnataka at Bengaluru ("RoC") on November 17, 2023. For details in relation to changes in the registered office of our Company, see "General Information" beginning on page 72 of the Letter of Offer.

Corporate Identity Number: L74999KA2017PLC099619

Registered and Corporate Office: Wing C, Prestige RMZ Startech, Hosur Road, Municipal Ward No.67, Municipal No. 140, Koramangala VI Bk, Bengaluru, 560 095, Karnataka, India; **Tel:** +91 80 6735 0900; **Contact Person:** Ms. Deepa Bansal, Company Secretary and Compliance Officer; **E-mail:** companysecretary@olaelectric.com; **Website:** www.olaelectric.com

OUR PROMOTER: BHAVISH AGGARWAL

ISSUE OF 37,02,72,665 PARTLY PAID-UP EQUITY SHARES OF FACE VALUE ₹10 EACH OF OUR COMPANY (THE "RIGHTS EQUITY SHARES") AT A PRICE OF ₹27 PER RIGHTS EQUITY SHARE (INCLUDING A PREMIUM OF ₹17 PER RIGHTS EQUITY SHARE) ("ISSUE PRICE") AGGREGATING UP TO ₹999.74 CRORE* ON A RIGHTS BASIS TO THE ELIGIBLE EQUITY SHAREHOLDERS OF OUR COMPANY IN THE RATIO OF 2 (TWO) RIGHTS EQUITY SHARE FOR EVERY 25 (TWENTY FIVE) FULLY PAID-UP EQUITY SHARES OF ₹10 EACH OF OUR COMPANY HELD BY THE ELIGIBLE EQUITY SHAREHOLDERS ON THE RECORD DATE, THAT IS ON OCTOBER 13, 2026 ("RECORD DATE") (THE "ISSUE"). FOR FURTHER DETAILS, SEE *"TERMS OF THE ISSUE"* BEGINNING ON PAGE 107 OF THE LETTER OF OFFER.

Assuming receipt of all Call Monies with respect to the Rights Equity Shares. For further details on Payment Schedule, see* *"Terms of the Issue – Payment Terms"*** *beginning on page 129 of the LOF.*

BASIS OF ALLOTMENT

The Board of Directors of Ola Electric Mobility Limited wishes to thank all its Equity Shareholders, members and Investors for their response to the Issue, which opened for subscription on Thursday, October 22, 2026 and closed on Friday October 30, 2026. Out of the total 89,570 Applications for 58,18,07,068 Rights Equity Shares through the application supported by blocked amount (**"ASBA"**), 2,893 Applications for 60,08,816 Rights Equity Shares were rejected due to technical reasons as disclosed in the Letter of Offer. The total number of valid Applications received were 86,677 for 57,57,98,252 Rights Equity Shares, which was 155.51% of the Issue size. In accordance with the Letter of Offer, the Basis of Allotment was finalized on November 2, 2026 by the Company in consultation with NSE, the Designated Stock Exchange, and the Registrar to the Issue. The Rights Issue Committee has at its meeting held on November 2, 2026, approved the allotment of 37,02,72,665 Rights Equity Shares to the successful Applicants. All valid Applications after technical rejections have been considered for allotment. In the Issue, no Rights Equity Shares have been kept in abeyance.

1. Information regarding Applications received through ASBA is given below:

Category	Applications Received		Rights Equity Shares Applied for			Rights Equity Shares allotted		
	Number	%	Number	Value (₹)	%	Number	Value (₹)	%
Eligible Equity Shareholders	89,165	99.55	52,53,60,611	8,51,08,41,898.20	90.30	32,73,61,362	5,30,32,54,064.40	88.41
Renouncees*	403	0.45	3,25,90,981	52,79,73,892.20	5.60	1,90,55,827	30,87,04,397.40	5.15
Specific Investors	2	0.00	2,38,55,476	38,64,58,711.20	4.10	2,38,55,476	38,64,58,711.20	6.44
Total	**89,570**	**100.00**	**58,18,07,068**	**9,42,52,74,501.60**	**100.00**	**37,02,72,665**	**5,99,84,17,173.00**	**100.00**

**The Investors (identified based on DPID and client ID) whose names do not appear on the list of Eligible Equity Shareholders on the Record Date and who hold the REs as on the Issue Closing Date and have applied in the Issue are considered Renouncees.*

2. The breakup of valid applications received through ASBA (after technical rejections) and summary of Allotment is as given below:

Category	No. of valid Applications received	No. of Shares under valid Application	No. of Rights Equity Shares accepted and allotted against Rights Entitlement (A)	No. of Rights Equity Shares accepted and allotted against Additional Rights Equity Shares applied (B)	Total Rights Equity Shares accepted and allotted (A+B)
Eligible Equity Shareholders	86,272	51,93,51,795	24,11,17,336	8,62,44,026	32,73,61,362
Renouncees*	403	3,25,90,981	1,90,55,827	-	1,90,55,827
Specific Investors	2	2,38,55,476	2,38,55,476	-	2,38,55,476
Total	**86,677**	**57,57,98,252**	**28,40,28,639**	**8,62,44,026**	**37,02,72,665**

**The Investors (identified based on DPID and client ID) whose names do not appear on the list of Eligible Equity Shareholders on the Record Date and who hold the REs as on the Issue Closing Date and have applied in the Issue are considered Renouncees.*

Information for Allotment/unblock/ rejected cases: The instructions to SCSBs for unblocking of funds in case of ASBA Applications were Monday, November 02, 2026. The dispatch of Allotment Advice cum unblocking intimation to the investors, as applicable, has been completed on Tuesday, November 03, 2026. The listing application were filed with BSE and NSE on Tuesday, November 03, 2026 and subsequently the listing approvals were received on Tuesday, November 03, 2026 from BSE and NSE. The credit of Rights Equity Shares in dematerialized form to the respective demat accounts of Allottees was completed on Tuesday, November 03, 2026. For further details, see ***"Terms Of The Issue"*** on page 107 of the Letter of Offer. Pursuant to the listing approval granted by BSE and NSE, and the trading approval to be received from BSE and NSE, the Rights Equity Shares Allotted in the Issue are expected to commence trading on BSE and NSE on Friday, November 06, 2026 and shall be traded under the separate ISIN for partly paid-up shares being IN90LXG01014

INVESTORS MAY PLEASE NOTE THAT THE RIGHTS EQUITY SHARES CAN BE TRADED ON THE STOCK EXCHANGES ONLY IN DEMATERIALISED FORM

DISCLAIMER CLAUSE OF NSE: It is to be distinctly understood that the permission given by NSE should not in any way be deemed or construed that the letter of offer has been cleared or approved by NSE nor does it certify the correctness or completeness of any of the contents of the letter of offer. The Investors are advised to refer to the Letter of Offer for the full text of disclaimer clause of the NSE under the heading ***"Other Regulatory and Statutory Disclosures - Disclaimer Clause of NSE"*** on page 104 of the Letter of Offer.

DISCLAIMER CLAUSE OF BSE: It is to be distinctly understood that the permission given by BSE Limited should not in any way be deemed or construed that the letter of offer has been cleared or approved by BSE, nor does it certify the correctness or completeness of any of the contents of the letter of offer. The Investors are advised to refer to the Letter of Offer for the full text of disclaimer clause of the BSE under the heading ***"Other Regulatory and Statutory Disclosures - Disclaimer Clause of BSE"*** on page 104 of the Letter of Offer

The investors may contact the Registrar to the Issue in case of any query/grievance regarding credit of Rights Equity Shares and contact respective SCSBs for any query regarding unblocking of funds.

REGISTRAR TO THE ISSUE

MUFG MUFG Intime

MUFG Intime India Private Limited *(formerly Link Intime India Private Limited)*
C-101, Embassy 247, 1st Floor, L B S Marg, Vikhroli (West),Mumbai 400 083, Maharashtra, India, Tel: + 91 81081 14949;
E-mail: olaelectric.rights@in.mpms.mufg.com; **Website:** www.in.mpms.mufg.com
Investor grievance ID: olaelectric.rights@in.mpms.mufg.com; **Contact person:** Shanti Gopalakrishnan; **SEBI Registration No.:** INR000004058

THE LEVEL OF SUBSCRIPTION SHOULD NOT BE TAKEN TO BE INDICATIVE OF EITHER THE MARKET PRICE OF THE EQUITY SHARES OR THE BUSINESS PROSPECTS OF THE COMPANY.

For OLA ELECTRIC MOBILITY LIMITED
On behalf of the Board of Directors
Sd/-
Deepa Bansal
Company Secretary and Compliance Officer

Place : Bengaluru
Date : November 3, 2026

Ola Electric Mobility Limited has filed a Letter of Offer with SEBI and the Stock Exchanges on October 7, 2026. The letter of offer will be available on the website of SEBI at www.sebi.gov.in, the website of the stock exchange at www.bseindia.com, www.nseindia.com the Company website at www.olaelectric.com and the website of registrar at www.in.mpms.mufg.com. Potential investors should note that investment in equity shares involves a high degree of risk and are requested to refer to the Letter of Offer filed with the SEBI and the stock exchanges, including the section titled ***"Risk Factors"*** on Page 21 of the Letter of Offer, for details of the same, when available.

This announcement has been prepared for publication in India and may not be released in the United States. This announcement does not constitute an offer or sale of securities in any jurisdiction, including the United States, and any securities described in this announcement may not be offered or sold in the United States and will not be, registered under the US Securities Act of 1933, as amended (the **"U.S. Securities Act"**). The Rights Entitlements and the Rights Equity Shares have not been, and will not be, registered under the U.S. Securities Act and may not be offered or sold within the United States, except pursuant to an exemption from, or in a transaction not subject to, the registration requirements of the U.S. Securities Act and applicable state securities laws. Accordingly, the Rights Equity Shares are only being offered and sold in "Offshore Transactions" as defined in, and in reliance on, Regulation S under the U.S. Securities Act to eligible equity shareholders, located in jurisdictions where such offer and sale is permitted under the laws of such jurisdictions. The offering to which the Letter of Offer relates is not, and under no circumstances is to be construed as, an Offering of any Rights Entitlements or Rights Equity Shares for sale in the United States or as a solicitation therein of an offer to buy any of the said securities. Accordingly, you should not forward or transmit the Letter of Offer into the United States at any time.

CONCEPT

'ఆపరేషన్ బుడమేరు' బూటకమేనా?

- అటకెక్కిన చంద్రబాబు హామీ
- రెండున్నరేళ్లయినా లభించని మోక్షం
- ఆక్రమణల తొలగింపుపై దృష్టి సారించని వైనం
- వెంటాడుతున్న చేదు జ్ఞాపకాలు
- భయాందోళనల్లో ముంపు ప్రాంత ప్రజలు



విశాలాంధ్ర బ్యూరో-అమరావతి: గత చేదు అనుభవాలను దృష్టిలో ఉంచుకుని బుడమేరు ముంపు నివారణకు శాశ్వత పరిష్కారం చూపడంలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు కావస్తున్నప్పటికీ ఆపరేషన్ బుడమేరుకు ఇప్పటివరకు మోక్షం లభించలేదు. ఏడాది వ్యవధిలోనే ఆపరేషన్ బుడమేరు పూర్తి చేస్తామని గతంలో శాసనసభ వేదికగా సీఎం చంద్రబాబు ప్రకటించినప్పటికీ, ఆ దిశగా ఎలాంటి కార్యాచరణ ముందుకు పడలేదు. గతంలో భారీ వరదలు వచ్చిన సమయంలో గండ్లు పడిన చోట, బలహీనమైన ప్రాంతాలలో కేవలం తాత్కాలిక మరమ్మతులు చేసి అధికారులు చేతులు దులుపుకున్నారు. బుడమేరు గట్టు పరివాహక ప్రాంతాల్లో వందలాది ఎకరాలలో పేరుకుపోయిన ఆక్రమణలను తొలగించడంపై యంత్రాంగం దృష్టి సారించలేదు. ఆక్రమణల తొలగింపుతో పాటు ప్రత్యామ్నాయ నివారణ చర్యలు తీసుకోకుండా, కేవలం పూడికతీత పనులకే పరిమితం కావడంతో సమస్య మొదటికొస్తోంది. దీని పరిణామంగా ప్రతిసారి భారీ వర్షాలు, తుపానులు సంభవించినప్పుడల్లా బుడమేరు పరివాహక ప్రాంత ప్రజలు తీవ్ర ఆందోళన చెందాల్సిన దుస్థితి ఏర్పడుతోంది. బంగాళాఖాతంలో ఏర్పడిన 'మురసు' తుపాను అల్పపీడనంగా బలహీనపడినప్పటికీ, ఎగువ ప్రాంతాలలో కురుస్తున్న ఎడతెరిపి లేని వర్షాల కారణంగా విజయవాడ నగరాన్ని బుడమేరు ముప్పు మరోసారి భయాందోళనలకు గురిచేస్తోంది. 2024, సెప్టెంబరులో సంభవించిన వినాశకర వరదలు నగరంలో సగానికి పైగా ప్రాంతాలను దాదాపు మూడు వారాల పాటు జలదిగ్బంధంలో ముంచెత్తిన ఘోర దృశ్యాలు ప్రజల మనసుల్లో ఇంకా సజీవంగానే ఉన్నాయి. ఆ చేదు జ్ఞాపకాలు మరువకముందే, మళ్లీ ఎగువన ఉన్న వాగులు, వంకలు ఉప్పొంగి బుడమేరు డ్రెయిన్‌లోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతుండటంతో నగరవాసులు భయాందోళనలకు గురవుతున్నారు. బుడమేరు ముంపు ప్రాంత నివాసితులు ఇళ్లల్లో ఉండలేక గుంపులుగా రోడ్లపైకి వస్తున్నారు. పరిస్థితి తీవ్రతను గ్రహించిన జిల్లా యంత్రాంగం, రాష్ట్ర ప్రభుత్వం అత్యవసర చర్యలు చేపట్టాయి. రెవెన్యూ, మున్సిపల్, నీటిపారుదల శాఖల అధికారులు నేరుగా రంగంలోకి దిగి ప్రవాహ తీవ్రతను క్షణక్షణం పర్యవేక్షిస్తున్నారు. పరిస్థితి పూర్తిగా అదుపులోనే ఉందని, ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికావద్దని అధికారులు భరోసా ఇస్తున్నప్పటికీ, గత అనుభవాల దృష్ట్యా పరివాహక ప్రాంత ప్రజలు రాత్రుళ్లు కంటిమీద కునుకు లేకుండా గడుపుతున్నారు. అధికారులు బుడమేరు డైవర్షన్ ఛానల్ వద్ద నీటి ప్రవాహాన్ని నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. ముందస్తు భద్రతా చర్యలలో భాగంగా ముంపునకు గురయ్యే అవకాశమున్న సింగ్‌నగర్, పాత రాజరాజేశ్వరిపేట, ప్రకాశ్‌నగర్, కండ్లకలవ, పైప్‌లైన్ రోడ్డు, పాయకాపురం తదితర లోతట్టు ప్రాంతాలలో డ్రోన్ల సాయంతో నిఘా ఏర్పాటు చేశారు. ఆయా ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు, ప్రభుత్వ పునరావాస కేంద్రాలకు తరలించే ఏర్పాట్లను వేగవంతం చేశారు. 'ఆపరేషన్ బుడమేరు'ను పూర్తిస్థాయిలో చేపడితేనే భవిష్యత్తులో ఈ ప్రాంత వాసులకు ముంపు సమస్య నుంచి శాశ్వత విముక్తి లభిస్తుంది. అటువంటి దీర్ఘకాలిక పరిష్కారాలపై దృష్టి సారించకుండా, కేవలం వరదలు, తుపానులు వచ్చిన సమయంలోనే ప్రభుత్వం హడావుడి చర్యలు చేపట్టడంపై స్థానిక ప్రజలు తీవ్ర అసంతృప్తి, ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



గ్లోబల్, ఇండియా ఇన్నోవేషన్ ఇండెక్స్‌లకు చోటివ్వాలి: డాక్టర్ హెచ్.పురుషోత్తం

విశాలాంధ్ర బ్యూరో-అమరావతి: రాష్ట్రాల్లో సైన్స్, టెక్నాలజీ, ఆవిష్కరణల రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు ఇండియా సైన్స్ అండ్ టెక్నాలజీ (ఎస్అండ్‌టీ) స్కోర్ బోర్డులో గ్లోబల్ ఇన్నోవేషన్ ఇండెక్స్ (జీఐఐ), ఇండియా ఇన్నోవేషన్ ఇండెక్స్ పని తీరు సూచికలను చేర్చాలని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ సైన్స్, టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ శాఖ కార్యదర్శి డాక్టర్ హెచ్.పురుషోత్తం సూచించారు. దీనివల్ల రాష్ట్రాల ఆవిష్కరణ సామర్థ్యాన్ని సమగ్రంగా అంచనా వేయడంతో పాటు వాటి పని తీరును పోల్చి విశ్లేషించేందుకు వీలవుతుందని పేర్కొన్నారు. న్యూఢిల్లీలోని నీతి ఆయోగ్ నిర్వహించిన ఇండియా సైన్స్ అండ్ టెక్నాలజీ స్కోర్ బోర్డు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరిశోధన, అభివృద్ధి (ఆర్అండ్‌డీ) కార్యకలాపాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగినన్ని నిధులు కేటాయించాలని అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వాలు కూడా వార్షిక బడ్జెట్లలో పరిశోధనలకు తగిన ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. పరిశోధనా సంస్థలను బలోపేతం చేయడం, పరిశ్రమలు-విద్యాసంస్థల మధ్య సమన్వయం పెంచడం, స్టార్టప్‌లను ప్రోత్సహించడం అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో నీతి ఆయోగ్ వైస్ చైర్మన్ అశోక్ కుమార్ లహిరి, సభ్యుడు ప్రొఫెసర్ అభయ్ కరందికర్, సీనియర్ సలహాదారు ప్రొఫెసర్ వివేక్ కుమార్ సింగ్, కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ కార్యదర్శి ప్రొఫెసర్ ఉమేష్ వి. వాఘ్మారే, భూ విజ్ఞాన శాస్త్రాల మంత్రిత్వ శాఖ కార్యదర్శి డాక్టర్ టి.శ్రీనివాస కుమార్‌తో పాటు వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ప్రతినిధులు పాల్గొన్నారు. నీతి ఆయోగ్ చేపట్టిన ఈ కార్యక్రమాన్ని పురుషోత్తం అభినందించారు.

రెండు చోట్ల డిప్యూటీ మేయర్ల ఎన్నికకు నోటిఫికేషన్

విశాలాంధ్ర బ్యూరో-అమరావతి: మున్సిపల్ ఓట్ల లెక్కింపు పూర్తి దశకు చేరడంతో డిప్యూటీ మేయర్ల ఎంపిక పైన దృష్టి పెట్టారు. విజయవాడ, విశాఖ నగర పాలక సంస్థల డిప్యూటీ మేయర్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ నెల 9 న ఉదయం 11 గంటలకు డిప్యూటీ మేయర్ ఎన్నిక కోసం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయనున్నారు. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఎన్నికల నిర్వహణగాను ఆయా మేయర్లు, సభ్యులకు ఈ నెల 4 న ఆయా జిల్లాల కలెక్టర్ లేదా జాయింట్ కలెక్టర్ నోటీసులు అందజేయనున్నారు. ఏవైనా కారణాలతో ఎన్నికలు జరగకపోతే, మరుసటి రోజు 10 వ తేదీ ఉదయం 11 గంటలకు ఎన్నిక నిర్వహిస్తారు. అప్పటికీ ఎన్నిక సాధ్యపడకపోతే, తదుపరి తేదీ ఖరారు కోసం రాష్ట్ర ఎన్నికల సంఘానికి నివేదిక ఇవ్వనున్నారు.

ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు పటిష్ట బందోబస్తు

డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా



విశాలాంధ్ర బ్యూరో-అమరావతి: ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలను ప్రశాంతంగా, స్వేచ్ఛాయుతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు రాష్ట్ర పోలీసు శాఖ పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా వెల్లడించారు. ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా భారీగా పోలీసు బలగాలను మోహరించడంతో పాటు సమస్యాత్మక ప్రాంతాల వద్ద ప్రత్యేక నిఘా, అధనపు బలగాలను ఏర్పాట్లు చేసినట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు మంగళవారం డీజీపీ ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 28 జిల్లాలు పరిధిలో 582 జెడ్పీటీసీ, 7,778 ఎంపీటీసీ స్థానాలకు సంబంధించి 17,555 పోలింగ్ ప్రాంతాలు, 31,472 పోలింగ్ కేంద్రాల వద్ద 40,679 మంది సిబ్బందితో విస్తృత భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు వివరింఎచారు. మొత్తం 582 జెడ్పీటీసీ, 7,778 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో 17,555 పోలింగ్ ప్రాంతాలు, 31,472 పోలింగ్ కేంద్రాలకు సమగ్ర బందోబస్తు ప్రణాళిక రూపొందించామని తెలిపారు. 28 జిల్లాలు పరిధిలో 582 జెడ్పీటీసీ, 7,778 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికల నిర్వహణ కోసం వివిధ హోదాలకు చెందిన మొత్తం 38,348 మంది పోలీసు సిబ్బంది అందుబాటులో ఉన్నారన్నారు. మొత్తంగా 111 ఏపీ స్పెషల్ పోలీస్ ప్లటూన్‌లను సమర్థవంతంగా వినియోగించేలా ప్రణాళిక రూపొందించినట్లు వివరించారు. ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బంది మధ్య సమన్వయం కోసం కమ్యూనికేషన్ విభాగం నుంచి 335 మంది సిబ్బందిని అవసరమైన ప్రాంతాల్లో అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. 1,841 అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, 2,645 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి ప్రత్యేక పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. సాధారణ పోలింగ్ కేంద్రాల వద్ద తగినంత పోలీస్ సిబ్బందిని నియమించినట్లు, 3,488 రూట్ మొబైల్స్, 931 స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, 412 చెక్‌పోస్టులు, 847 బృందాలను ఏర్పాటు చేసి నిరంతర నిఘా పెట్టినట్లు తెలిపారు. ఎన్నికల విధుల్లో ఉన్న అన్ని బృందాల మధ్య సమన్వయం కోసం ప్రత్యేక సమాచార వ్యవస్థను ఏర్పాటు చేశామని, దీనిలో భాగంగా పోలీసు ప్రధాన కార్యాలయం కమాండ్ కంట్రోల్ నుంచి అత్యున్నత స్థాయి అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తారని వివరించారు. వీడియోగ్రఫీ, డ్రోన్లు తదితర సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి పోలింగ్ ప్రక్రియను అసాంతం వీక్షిస్తారని తెలిపారు. ఎన్నికల అనంతరం బ్యాలెట్ బాక్సులను భద్రపరిచే 178 స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తారు. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, పోలీసు అధికారులు, సిబ్బంది 24 గంటలూ అప్రమత్తంగా పని చేయాలని డీజీపీ ఆదేశించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనది ప్రతి ఓటరు ఎలాంటి భయం, ఒత్తిడి, ప్రలోభాలకు లోనుకాకుండా స్వేచ్ఛగా తన ఓటు హక్కును వినియోగించుకునేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ప్రశాంతమైన, స్వేచ్ఛాయుత ఎన్నికల నిర్వహణకు పోలీసు శాఖకు ప్రజలు సహకరించాలని కోరారు.



పాములపాడులో కేంద్ర బృందం పర్యటన

కరవు పీడిత గ్రామాల పరిశీలన

విశాలాంధ్ర-పాములపాడు: ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితుల కారణంగా ఖరీఫ్, రబీ సీజన్‌లలో రైతులు పంటలు వేయలేని పరిస్థితులు నెలకొన్నాయి. వేసిన కొద్దిపాటి పంటలు మధ్యలోనే ఎడ్డిపోయాయి. దీనితో రాష్ట్ర ప్రభుత్వం పాములపాడు మండలాన్ని కరవు ప్రాంతంగా ప్రకటించింది. కేంద్ర కరవు అంచనా బృందం జిల్లా పర్యటనలో భాగంగా మంగళవారం మండలంలో పర్యటించింది. నూనగింజల అభివృద్ధి సంచాలకులు డాక్టర్ కె.పొన్నుస్వామి అధ్వర్యంలో కరవు బృందం సభ్యులు మహిళా శిశు అభివృద్ధిశాఖ రాష్ట్ర నోడల్ అధికారి వేణుగోపాల్ రెడ్డి, అనురాధ వీరేంద్ర కుమార్, ధీరేంద్ర కుమార్, ప్రదీప్ కుమార్, డాక్టర్ సాక్షి బదౌర్య మండలంలోని కృష్ణరావుపేట, రుద్రవరం, ఎర్రగూడూరులో పర్యటించారు. రైతులతో ముఖాముఖి మాట్లాడి పంటల పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. మండల వ్యవసాయాధికారి మహేశ్వర్ రెడ్డి కేంద్ర బృందానికి స్థానిక పరిస్థితులను తెలియజేశారు. మండలంలో ఖరీఫ్ సీజన్‌లో 80 శాతం వరకు నీటి ఎద్దడి కారణంగా పంటలు వేయలేదని, వేసిన 20 శాతం పంటలు పూర్తిగ ఎండిపోయినట్లు వివరించారు. మండలంలో సాగునీటితో పాటు తాగునీటికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతునానయని రైతులు కేంద్ర బృందం ముందు వాపోయారు. 15 రోజులకు ఒకసారి మాత్రమే కేసీ కెనాల్ నుంచి త్రాగునీటి అవసరాలకు నీటిని విడుదల చేస్తున్నారని తెలిపారు. పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించి, ప్రభుత్వానికి నివేదికలు అందజేస్తామని కేంద్ర బృందం రైతులకు చెప్పింది. ఎర్రగుడూరు పర్యటనలో కలెక్టర్ రాజకుమారి గనియ కేంద్ర బృందంతో పాల్గొని చర్చించారు. స్థానిక పరిస్థితులను రైతులను అడిగి తెలుసుకున్నారు. జాయింట్ కలెక్టర్ సూరత్, జిల్లావ్యవసాయ శాఖాధికారి వెంకటేశ్వర్లు, జిల్లా నీటి పారుదలశాఖ అధికారులు, ఆర్డీవో వెంకట శివ, ఆత్మకూరు డివిజన్ ఉద్యానశాఖ అధికారి చందన, మండల, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

వంగవీటి రాధాకృష్ణకు పవన్ జన్మదిన శుభాకాంక్షలు

విశాలాంధ్ర బ్యూరో-అమరావతి: జనసేన నాయకులు, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్‌గా కూటమి అభ్యర్థి వంగవీటి రాధాకృష్ణకు జనసేన పార్టీ అధ్యక్షుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ జన్మదినం నాడే ఆయన శుభవార్త వింటారని ఆకాంక్షించారు. రాధాకృష్ణ నాయకత్వంలో విజయవాడ నగరం సర్వతోముఖాభివృద్ధి సాధిస్తుందనే విశ్వాసం వ్యక్తం చేశారు. ఆయనకు సంపూర్ణ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నట్లు పవన్ కల్యాణ్ 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు.



ఇద్దరు ఉద్యోగుల సస్పెన్షన్

స్ట్రాంగ్ రూమ్ తాళాలు భద్రపరచడంలో నిర్లక్ష్యం

రెండు గంటల ఆలస్యంగా లెక్కింపు ప్రక్రియ ప్రారంభం

విశాలాంధ్ర-పార్వతీపురం: స్ట్రాంగ్ రూమ్ తాళాలు కనిపించక పోవడంతో పార్వతీపురం పురపాలక సంఘం ఓట్ల లెక్కింపు ప్రక్రియ రెండు గంటలు ఆలస్యంగా ప్రారంభమైంది. తొలుత స్ట్రాంగ్ రూమ్ తాళాలు కనిపించకపోవడంతో రిటర్నింగ్ అధికారి, పురపాలక సంఘం కమిషనర్ బి.రాంగోపాల్ ఉన్నతాధికారులకు ఈ విషయాన్ని తెలియ జేశారు. అధికారుల అనుమతితో అభ్యర్థులు, కౌంటింగ్ ఏజెంట్ల సమక్షంలో తాళాలుతీసే వారితో తాళాన్ని విరగొట్టారు. ఈ క్రమంలో లెక్కింపు ప్రక్రియ ఆలస్యమైంది. స్ట్రాంగ్ రూమ్ తాళాలు పోయిన సమాచారాన్ని తెలుసుకున్న ఎన్నికల పరిశీలకులు చినరామప్పుడు ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని సందర్శించారు. తాళాలు భద్రతపరచడంలో నిర్లక్ష్యం వహించిన టౌన్ ప్లానింగ్ సూపర్ వైజర్ సీహెచ్ నారాయణరావు, వార్డు సచివాలయ మేనేజర్ బి. ఈశ్వరరావును ఎన్నికల పరిశీలకులు సస్పెండ్ చేశారు. ఇదిలా ఉండగా, ఎస్పీ మాధవ్ రెడ్డి, జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్.వైశాలి ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని సందర్శించారు. ఎన్నికలకు సంబంధించి ఏది జరిగినా రిటర్నింగ్ అధికారే బాధ్యులని ఎన్నికల సంఘం ప్రత్యేక బుక్‌లెట్‌లో స్పష్టంగా కనిపిస్తుంది. అతడిపె చర్యలు తీసుకోకుండా ఇద్దరు ఉద్యోగులను సస్పెండ్ చేయడం ఎంతవరకు చట్టబద్ధమో ఉన్నతాధికారులకే తెలియాలి.

ప్రజాస్వామ్యం ఖూనీ: సుధాకర్ బాబు

విశాలాంధ్ర బ్యూరో-అమరావతి: రాష్ట్ర రాజకీయ చరిత్రలో ఈ నెల 3 వ తేదీ ఒక చీకటి రోజుగా మిగిలిపోతుందని వైసీపీ ఎస్సీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు టీజేఆర్ సుధాకర్ బాబు మండిపడ్డారు. తాడేపల్లి వైసీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ప్రజల ఓటుతో గెలవాల్సిన ఎన్నికలను చంద్రబాబు తన రాజకీయ అహంకారంతో, పోలీసు వ్యవస్థను, గూండాలను అడ్డుపెట్టుకుని కబ్జా చేశారని, ప్రజాస్వామ్యాన్ని నడిబజారులో ఖూనీ చేశారని ఆయన తీవ్రంగా విమర్శించారు.



మానవ హక్కుల కోసం పరితపించిన

మహోన్నతుడు జస్టిస్ చంద్రయ్య

ఏపీ హైకోర్టు చీఫ్ జస్టిస్ లీసా గిల్

విశాలాంధ్ర-సచివాలయం: మానవ హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం కోసం నిరంతరం పరితపించిన మహోన్నత వ్యక్తి జస్టిస్ జి.చంద్రయ్య అని ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లీసా గిల్ కొనియాడారు. ఇటీవల దివంగతులైన ఉమ్మడి హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ చంద్రయ్య సంతాప సభ మంగళవారం హైకోర్టు మొదటి కోర్టు హాల్లో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సీజే నేతృత్వంలో ఫుల్ కోర్టు (న్యాయమూర్తులందరూ) ఒక నిమిషం మౌనం పాటించి ఆయనకు ఘనంగా నివాళులర్పించింది. కుటుంబ సభ్యులు వర్చువల్ విధానంలో పాల్గొనేలా ప్రత్యేక ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీజే జస్టిస్ లీసా గిల్ మాట్లాడుతూ తెలంగాణలోని ఆదిలాబాద్ జిల్లా తిమ్మాపూర్ గ్రామంలో నిరుపేద కుటుంబంలో జన్మించిన చంద్రయ్య, స్వశక్తితో ఉన్నత శిఖరాలను అధిరోహించారని గుర్తుచేశారు. తిమ్మాపూర్, తపాలపూర్‌లో పాఠశాల విద్య, ఆదిలాబాద్‌లో ఇంటర్, డిగ్రీ పూర్తి చేసి, ఉస్మానియా యూనివర్సిటీ నుంచి లా పట్టా పొందారన్నారు. 1980 లో న్యాయవాదిగా నమోదయి, ఉమ్మడి రాష్ట్రంలో రెండుసార్లు ప్రభుత్వ న్యాయవాదిగా సేవలు అందించారని తెలిపారు. 2005 లో ఉమ్మడి హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారని, పదవీ విరమణ అనంతరం తెలంగాణ మానవ హక్కుల కమిషన్ తొలి చైర్మన్‌గా ఐదేళ్లు సమర్థవంతంగా పని చేశారని వివరించారు. సామాజిక అసమానతలు, మానవ హక్కుల ఉల్లంఘనలపై జస్టిస్ చంద్రయ్య అనేక చారిత్రక తీర్పులిచ్చారని సీజే స్మరించుకున్నారు. ఆయన సేవలకు గాను నెల్సన్ మండేలా అవార్డు, జాతీయ మానవ హక్కుల కమిషన్ అవార్డు దక్కాయని, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్, ఏపీ అడ్వకేట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రభునాథ్, అనేక మంది హైకోర్టు న్యాయమూర్తులు, రిజిస్ట్రార్లు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం.లక్ష్మీనారాయణ, ఏపీ బార్ కౌన్సిల్ అధ్యక్షుడు బాలాజీ, బార్ కౌన్సిల్ ప్రతినిధులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

క్యూఎస్ వరల్డ్ ఆసియా ర్యాంకింగ్స్‌లో ఎస్ఆర్ఎంకి అగ్రస్థానం

ఏపీలో ప్రభుత్వ, ప్రైవేటు విశ్వవిద్యాలయాల్లో నంబర్ వన్




విశాలాంధ్ర బ్యూరో-అమరావతి: అంతర్జాతీయ విద్యా ప్రమాణాల్లో మరో కీలక మైలురాయిని అధిగమిస్తూ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ-ఏపీ విశిష్ట గుర్తింపును సాధించింది. ప్రపంచ వ్యాప్తంగా అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావించే క్యూఎస్ వరల్డ్ యూనివర్సిటీ ఆసియా ర్యాంకింగ్స్-2027 లో సత్తా చాటింది. ఆంధ్ర ప్రదేశ్‌లోని ప్రభుత్వ, ప్రైవేటు విశ్వవిద్యాలయాల ఓవరాల్ విభాగంలో ప్రథమ స్థానాన్ని, అలాగే దక్షిణాసియాలోని టాప్ 100 విశ్వవిద్యాలయాల్లో 98వ స్థానాన్ని కైవసం చేసుకోవడంతో పాటు ఆసియాలోనే 407 ర్యాంకును సొంతం చేసుకుంది. ఈ గుర్తింపు అంతర్జాతీయ విద్యా రంగంలో విశ్వవిద్యాలయం సాధిస్తున్న ప్రగతికి నిదర్శనంగా నిలుస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా విశ్వవిద్యాలయాలు అత్యంత ప్రాధాన్యతనిచ్చే ర్యాంకింగ్స్‌లో క్యూఎస్ వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకింగ్స్ ఒకటి. లండన్ కేంద్రంగా పని చేస్తున్న క్యూ ఎస్ సంస్థ ఏటా ఈ ర్యాంకింగ్స్‌ను ప్రకటిస్తుంది. అంతర్జాతీయ ప్రమాణాల ఆధారంగా వివిధ దేశాలు, ప్రాంతాల్లోని విశ్వవిద్యాలయాల విద్యా ప్రమాణాలు, పరిశోధనలు, బోధన, ఉపాధి అవకాశాలు, అంతర్జాతీయ భాగస్వామ్యాలు తదితర అంశాలను సమగ్రంగా విశ్లేషించి ర్యాంకులను ప్రకటిస్తుంది. కేవలం తొమ్మిదేళ్ల క్రితం ప్రారంభమైన ఎస్ఆర్ఎం యూనివర్సిటీ-ఏపీ అతి తక్కువ సమయంలోనే అంతర్జాతీయ విద్యా రంగంలో గుర్తింపు పొందడం విశేషం. నాణ్యమైన విద్య, పరిశోధనలు, నూతన ఆవిష్కరణలు, ఉపాధి అవకాశాల కల్పన, అంతర్జాతీయ భాగస్వామ్యాలు, సుస్థిర అభివృద్ధి వంటి కీలక రంగాల్లో విశ్వవిద్యాలయం వేగంగా ముందుకు సాగుతోంది. పరిశోధనా వ్యవస్థలను విస్తరిస్తూ, అంతర విభాగ విద్యా కార్యక్రమాలను ప్రోత్సహిస్తూ, పరిశ్రమల అవసరాలకు అనుగుణమైన అభ్యసన అవకాశాలను విద్యార్థులకు కల్పిస్తోంది. అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలతో భాగస్వామ్యాలను బలోపేతం చేయడంతో పాటు పరిశోధన ఆధారిత విద్య, పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు అవసరమైన నైపుణ్యాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తోంది. విద్యార్థులను ప్రపంచ స్థాయి పోటీకి సిద్ధం చేసేలా బోధన, పరిశోధన, ఆవిష్కరణలను సమన్వయం చేస్తోంది. ఈ సందర్భంగా ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ప్రో-ఛాన్సలర్ డాక్టర్ పి.సత్యనారాయణన్ మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో విద్యా ప్రమాణాలను పెంపొందించేందుకు విశ్వవిద్యాలయం చేస్తున్న నిరంతర కృషికి క్యూఎస్ వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకింగ్స్‌లో లభించిన గుర్తింపు నిదర్శనమని అన్నారు. విశ్వవిద్యాలయాలు కేవలం విజ్ఞానాన్ని అందించడమే కాకుండా, నూతన జ్ఞానాన్ని సృష్టించి, దానిని ఆవిష్కరణలుగా మలిచి సమాజానికి అర్థవంతమైన సేవలు అందించాలన్న లక్ష్యంతో తమ ప్రయాణం కొనసాగుతోందని పేర్కొన్నారు. విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య సతీష్ కుమార్ మాట్లాడుతూ ప్రొఫెసర్లు, ఉద్యోగులు, పరిశోధకులు సమష్టిగా చేస్తున్న నిరంతర కృషికి ఈ అంతర్జాతీయ ర్యాంకింగ్స్ గుర్తింపుగా భావిస్తున్నామని తెలిపారు.

రాప్తాడు బాధితురాలి ఆరోగ్యం మెరుగుపడుతోంది: మంత్రి సత్యకుమార్

విశాలాంధ్ర బ్యూరో-అమరావతి: రాప్తాడు ఘటనలో బాధితురాలైన గోపిక ఆరోగ్యం క్రమంగా మెరుగుపడుతోందని వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బెంగళూరులోని మణిపాల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాలికకు శస్త్ర చికిత్స అనంతరం వైద్యులు వెంటిలేటర్ తొలగించారని వెల్లడించారు. వైద్యులు పిలిచినప్పుడు గోపిక స్పందిస్తూ ఒక్కో పదంతో మాట్లాడుతోందని పేర్కొన్నారు. ప్రస్తుతం పీఐసీయూలో హైఫ్లో ఆక్సిజన్ సాయాన్ని క్రమంగా తగ్గిస్తున్నారని, బాలిక ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపినట్లు వివరించారు. ముక్కు ద్వారా అందిస్తున్న ఆహారాన్ని గోపిక సజావుగా స్వీకరిస్తోందని, రక్తహీనత కారణంగా రక్తమార్పిడి చేసినట్లు వెల్లడించారు. అవయవాల కదలికలు, ఛాతీ వ్యాయామాల కోసం ఫిజియోథెరపీ అందిస్తున్నారు. యాంటీ బయాటిక్స్, నొప్పి నివారణ మందులతో పాటు ఇతర సహాయక చికిత్సలు కొనసాగుతున్నాయని, వైద్య బృందం ఆమె ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తోందని మంత్రి తెలిపారు.

అమరావతిలో వరద నివారణకు పటిష్ట చర్యలు

ఏడీసీ సీఎండీ లక్ష్మీ పార్థసారథి



విశాలాంధ్ర-సచివాలయం: మురసు తుపాను కారణంగా రాజధాని అమరావతి గుండా ప్రవహిస్తున్న కొండవీటివాగు, పాలవాగు, పేరమ్మవాగు, కొటేళ్ల వాగుల్లో మంగళవారం వరద నీటిప్రవాహాన్ని అమరావతి అభివృద్ధి సంస్థ (ఏడీసీ చైర్‌పర్సన్, మేనేజింగ్ డైరెక్టర్ డి.లక్ష్మీపార్థసారథి ఇంజినీరింగ్ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. లాం, పెదపరిమి నుంచి వస్తున్న వరద నీరు నీరుకొండ రిజర్వాయర్ చుట్టూ డైవర్షన్ ఛానెల్ గుండా వెళుతున్న ప్రవాహానికి ఎక్కడా ఆటంకం లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఉండవల్లికి వస్తున్న వరద నీటిని రోజుకు 180 క్యూసెక్కుల చొప్పున పంపింగ్ స్టేషన్ ఎస్కేప్‌ల ద్వారా కృష్ణానదిలోనికి పంపిస్తున్నట్లు తుఫాను విధులను పర్యవేక్షిస్తున్న చీఫ్ ఇంజినీరు మోజెస్‌కుమార్ సీఎండీకి నివేదించారు. అలాగే పెనుమాక రిజర్వాయర్‌కు వచ్చే వరద నీటిని కృష్ణానదిలోనికి పంపించేందుకు అన్ని రకాల చర్యలు చేపడుతున్నట్లు చీఫ్ ఇంజినీరు బి.నరసింహ మూర్తి వివరించారు. వెస్ట్‌బైపాస్ వద్ద క్రాస్ అవుతున్న కొండవీటివాగు, ఎన్-10, ఎన్-11 రోడ్ల వద్ద వచ్చే వరద నీటిని అధికారుల సమన్వయంతో కిందకు పంపిస్తున్నట్లు చీఫ్ ఇంజినీర్లు ఆర్.గోపాలకృష్ణారెడ్డి, సీహెచ్.ధనుంజయ వివరించారు. రాజధాని ప్రాంతంలో వరద నివారణకు అత్యంత పటిష్టమైన చర్యలు చేపట్టాలని అధికారులను సీఎండీ ఆదేశించారు.

ఫిషర్ మెడికల్ వెంచర్స్ లిమిటెడ్
Fischer Medical Ventures Ltd
CIN: L86900AP1993PLC118162
రిజిస్టర్డ్ ఆఫీస్: నెం.480/2, ఆంధ్రప్రదేశ్ మెడ్‌టెక్ జోన్ లిమిటెడ్, నాడూపూర్ గ్రామం, పెదగంట్యాడ మండలం, నడుపూరు, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్, 530044
కార్పొరేట్ కార్యాలయం: ఫ్లోర్ 8, ప్రెస్టీజ్ పల్లాడియం బయాన్, నం. 129-140 గ్రీమ్స్ రోడ్, చెన్నై, తమిళనాడు, 600006
ఇ-మెయిల్: cs@fischermv.com వెబ్‌సైట్: www.fischermv.com
భౌతిక వాటాల బదిలీ అభ్యర్థనల పునఃస్థాపన కోసం ప్రత్యేక విండో
జనవరి 30, 2026 నాటి SEBI సర్క్యులర్ నెం. HO/38/13/11(2)2026-MIRSD-POD/I/3750/2026 ప్రకారం, పత్రాలు, ప్రక్రియ లేదా ఇతరత్రా లోపాల కారణంగా తిరస్కరించబడిన, తిరిగి ఇవ్వబడిన లేదా హాజరు కాని భౌతిక వాటాల బదిలీ అభ్యర్థనలను తిరిగి ఉంచడానికి వీలుగా ఫిబ్రవరి 05, 2026 నుండి ఫిబ్రవరి 04, 2027 వరకు ప్రత్యేక విండో తెరిచి ఉందని అన్ని వాటాదారులకు ఇందుమూలంగా తెలియజేయబడుతోంది.
పెట్టుబడిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రోత్సహించబడ్డారు, అవసరమైన పత్రాలను కంపెనీ రిజిస్ట్రార్ మరియు షేర్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్, అడ్రాయిట్ కార్పొరేట్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, 18-20, జాఫర్‌భాయ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్, మక్వానా రోడ్, మరోల్ నాకా, అంధేరి ఈస్ట్, ముంబై - 400059, మహారాష్ట్ర వద్ద లేదా info@adroitcorporate.com ఇమెయిల్ ద్వారా అందజేయండి.
ఫిషర్ మెడికల్ వెంచర్స్ లిమిటెడ్ కోసం
Sd/-
బాలాజీ గాంధ్ర
కంపెనీ కార్యదర్శి మరియు కంప్లయన్స్ అధికారి
స్థలం చెన్నై
తేదీ 04.11.2026